بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V, 19 Sept 2025 (Telugu)

## తాయిఫ్ ఘజ్వ (యుద్ధ) నేపథ్యంలో
## హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర ప్రస్తావన

**హజ్రత్ అమీరుల్ ముమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 19.09.2025 తేదీన – మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, (సర్రె) ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశం**

أَشۡهَدُ أَنۡ لَّآ إِلٰهَ إِلَّا اللّٰهُ وَحۡدَهٗ لَا شَرِيۡكَ لَهٗ وَأَشۡهَدُ أَنَّ مُحَمَّدًا عَبۡدُهٗ وَرَسُوۡلُهٗ۔ أَمَّا بَعۡدُ فَأَعُوۡذُ بِاللّٰهِ مِنَ الشَّيۡطٰنِ الرَّجِيۡمِ۔
بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ ○ اَلۡحَمۡدُ لِلّٰهِ رَبِّ الۡعٰلَمِيۡنَ ○ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ ○ مٰلِكِ يَوۡمِ الدِّيۡنِ ○ اِيَّاكَ نَعۡبُدُ وَاِيَّاكَ
نَسۡتَعِيۡنُ ○ اِهۡدِنَا الصِّرَاطَ الۡمُسۡتَقِيۡمَ ○ صِرَاطَ الَّذِيۡنَ اَنۡعَمۡتَ عَلَيۡهِمۡ غَيۡرِ الۡمَغۡضُوۡبِ عَلَيۡهِمۡ وَلَا الضَّآلِّيۡنَ ○

తషహ్హుద్, తఅవ్వుజ్, ఫాతిహా అధ్యాయం పఠించిన అనంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించారు. గత ఖుత్బాలలో తాయిఫ్ యుద్ధ ప్రస్తావన జరుగుతుండెను. ఈ సందర్భంన ఒక అనుచరుడు వారితో చర్చించుటకు వెళ్ళి ఉండిరి. వారికి ఎలాంటి నష్టం కలిగించమని తాయిఫ్ ప్రజలు నమ్మకం కూడా కలిగించి ఉండిరి. కాని ఆ అనుచరుడు కోట దగ్గరికి చేరుకున్నప్పుడు వాగ్దాన భంగానికి పాల్పడుతు వారిని షహీద్ చేసిరి. అయినను మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సంధి ప్రయత్నాలను విడిచి పెట్టలేదు. చర్చలను ముందుకు కొనసాగించుటకు హజ్రత్ హన్‌జల (రజి)ను పంపించిరి. తాయిఫ్ ప్రజలు వారిపై కూడా దాడిచేయడం మొదలు పెట్టగా హన్‌జలను ఎవరు రక్షిస్తారు? అని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అడిగిరి. అప్పుడు హజ్రత్ అబ్బాస్ (రజి) వెళ్ళి వారిని దాడికి పాల్పడుతున్న ప్రజల నుండి రక్షించి తిరిగి తీసుకొని వచ్చిరి.

తాయిఫ్ ప్రజలు మరియు ఖురైష్‌ల మధ్య ప్రాచీన కాలం నుండి సత్సంబధాలు ఉండెను. కనుక సంధి కొరకు హజ్రత్ అబూసుఫ్యాన్ బిన్ హర్బ్ (రజి) మరియు హజ్రత్ ముఘీరహ్ బిన్ షుబా (రజి) కోటలోకి ప్రవేశించిరి, కాని వారికి సఫలత లభించలేదు. మా తోటలకు నష్టం కలిగించకూడదని, అల్లాహ్ కొరకు, బంధుత్వాల సానుభూతితో వాటిని అలాగే ఉంచాలని ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంతో చెప్పగలరని తాయిఫ్ ప్రజలు మనవి చేసిరి. వారి వినతిని మన్నిస్తు తోటలను ధ్వంసం చేసే ఆదేశాన్ని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం రద్దు చేసిరి. ఇది మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్రలోని గొప్ప ఆదర్శం. ఎందుకనగా యుద్ధ దిశను మార్చగలిగే ఆదేశాన్ని వారు స.అ.స. ఉపసంహరించుకొనిరి. ఈ సందర్భమున వారు స.అ.స. ఇట్లు ప్రకటించిరి. కోట గోడలను దిగి మా వైపు వచ్చిన బానిసలు స్వతంత్రులగుదురు. దీనిపై స్పందిస్తు 23 మంది బానిసలు కోట గోడలను దిగి వారి స.అ.స. దగ్గరికి చేరుకొనిరి. దీని వలన కోట ప్రజలు చాలా ఇబ్బందికి గురైనారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆయా బానిసలందరిని ఒక ముస్లింకు అప్పగించి వారి పోషణ బాధ్యతను ముస్లింపై వేసిరి. వారికి మంచిగా విద్యా బుద్ధులు నేర్పాలని వారు స.అ.స. ఆదేశించిరి.

ఒక సందర్భంన తాను కోటలోకి ప్రవేశించి బనూ సఖీఫ్ తెగకు ఇస్లాం ఆహ్వానాన్ని అందిస్తానని ఉఐనా బిన్ హిస్న్ ఫజారీ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో అనుమతి కోరిరి. (ఉఐనా మక్కా

విజయం కంటే ముందు ఇస్లాం స్వీకరించెను. ఇతని గురించి పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరని చెప్తుంటారు. ఇతడొక 'అల్అహ్మక్ ముతా' అనగా బుద్ధిహీనుడైన నాయకుడు) అనుమతి లభించడంతో అతడు కోటలోని ప్రజల వద్దకు చేరుకొని వారిని ఇస్లాం వైపు ఆహ్వానించే బదులు బనూ సఖీఫ్‌ను ఇస్లాంకు వ్యతిరేకంగా రెచ్చగొట్టెను. తిరిగి వచ్చి అంతా అబద్ధం చెప్పెను. ఇతడు అక్కడ ఏమేమి చెప్పాడో మొత్తం అల్లాహ్ తఆలా వారి సల్లల్లాహు అలైహి వసల్లంనకు దైవవాణి ద్వారా తెలిపెను. అతని అసత్యాన్ని బహిర్గతం చేస్తూ అక్కడ అతడు చెప్పిన మాటలన్నిటిని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తిరిగి చెప్పారు. ఇదంతా విని ఉఐనా ఆశ్చర్యానికి గురయ్యెను.

ముట్టడి పరిస్థితి గురించి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ నౌఫల్ బిన్ ముఆవియా (రజి)తో సలహా కోరగా వారిట్లు వేడుకొనిరి. ఇదొక తన బిలంలో దాక్కున్న నక్కను పోల్చిన విషయం. దానిపై నిలబడి ఉంటే పట్టుకోగలం. విడిచి పెట్టినచో అది నష్టాన్ని భరించలేదు. కావున వారు స.అ.స. ముట్టడిని ముగించుటకు నిర్ణయిం తీసుకున్నారు.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఇది కేవలం సలహా కాకుండా దేవుని తరపున కూడా ఏదో ప్రత్యేక మార్గదర్శకం లేదా సంజ్ఞ లభించినట్లు తెలుస్తుంది. ఎందుకనగా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యుద్ధములలో ఇంతటి ముఖ్యమైన యుద్ధాన్ని అసంపూర్తిగా విదిలి వెళ్లడం ఇదే మొదటి సారి. దీని గురించి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఒక దివ్యస్వప్నం కూడా తెలుస్తుంది. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు తెలిపిరి. ఒక పాత్రలో మీగడ నా వద్దకు వచ్చినట్లు నేను చూశాను. అనంతరం ఒక కోడి పుంజు పొడిచి ఆ పాత్రను పడవేసెను. హజ్రత్ అబూబక్ర్ (రజి) ఇట్లు వేడుకొనిరి. మీరు స.అ.స. సఖీఫ్‌తో ఆశిస్తున్నది బహుశా ఈ సారి మీరు పొందలేరు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కూడా దీనిని బలపర్చిరి.

ముట్టడి ముగింపు ప్రకటన చేసినప్పుడు ఉద్రేకులైన కొంద యువకుల ప్రతిస్పందన ఇట్లుండెను. విజయం సాధించకుండానే మనమెందుకు తిరిగి వెళ్తున్నాం? అని ప్రశ్నించిరి. మొదట వీరు హజ్రత్ అబూబక్ర్ (రజి) మరియు హజ్రత్ ఉమర్ (రజి) వద్దకు వెళ్లి విజయం సాధించే వరకు ముట్టడిని కొనసాగించాలని మనవి చేసిరి. కాని వారిద్దరు నిరాకరించడంతో ఆ నవయువకులు స్వయంగా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు హాజరై ఎంతో ఉద్వేగభరితంగా ఇట్లు వేడుకొనిరి. ఓ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం! మేము యుద్ధం చేస్తాం. వారు స.అ.స. ఇట్లనిరి. అయితే సరే. రేపు ఉదయం యుద్ధం చెయ్యండి. మరుసటి ఉదయం వారికి గాయాలు తప్ప మరేమి లభించలేదు. కావున రేపు ఉదయం మనం తిరిగి వెళ్తామని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించిరి. అందుకు నవయువకులు కూడా హర్షం వ్యక్తం చేశారు. వారు అభిప్రాయం మార్చుకోవడంతో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కూడ హాస్యంతో బదులిచ్చారు.

ఈ యుద్ధంలో అవిశ్వాసుల ముగ్గురు వ్యక్తులు హతమైనారు. కానీ వారి క్షతగాత్రులు, ఇతర హతుల సరియైన సంఖ్య గురించి వివరాలు లభించవు. ఎందుకనగా వారు కోటలో ఉండిరి. ఇదే విధంగా క్షతగాత్రులైన ముస్లింల ఖచ్చితమైన సంఖ్య గురించి కూడా తెలియదు. కానీ హజ్రత్ అబూసుఫ్యాన్ (రజి) మరియు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబీ బక్ర్ (రజి) గాయాల ప్రస్తావన లభిస్తుంది. ఈ యుద్ధంలో

మొత్తం పన్నెండు మంది అనుచరులు (రజి) అమరులైరవి. వారి పేర్లు ఇట్లు గలవు. హ్జ్రత్ సయీద్ బిన్ ఆస్ (రజి), హ్జ్రత్ అర్ఫుత బిన్ జనాబ్ (రజి), హ్జ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమయ్యాహ్ (రజి), హ్జ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఆమిర్ (రజి), హ్జ్రత్ సాయిబ్ బిన్ హారిస్ (రజి), మరియు వారి సోదరుడు అబ్దుల్లాహ్ బిన్ హారిస్ (రజి), హ్జ్రత్ జులైహ బిన్ అబ్దుల్లాహ్ (రజి), హ్జ్రత్ సాబిత్ బిన్ జలా (రజి), హ్జ్రత్ హారిస్ బిన్ సహల్ (రజి), హ్జ్రత్ మున్జిర్ బిన్ అబ్దుల్లాహ్ (రజి), హ్జ్రత్ రఖీమ్ బిన్ సాబిత్ (రజి) మరియు హ్జ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబూబక్ర్ (రజి) వీరు తర్వాత మృతి చెందారు. ఈ యుద్ధంలో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇద్దరు పవిత్ర సతీమణులు అనగా హ్జ్రత్ ఉమ్మె సల్మా (రజి) మరియు హ్జ్రత్ జైనబ్ (రజి) వెంట ఉండిరి. వీరిద్దరి కోసం రెండు గుడారాలు వేయబడెను. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వీరిద్దరి గుడారాల మధ్య నమాజ్ సలుపేవారు. తాయిఫ్‌ను మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఎన్ని రోజులు ముట్టడించారనే విషయంలో విభిన్న కథనాలు గలవు. వాటిలో పది నుండి నలుభై రాత్రుల ప్రస్తావన లభిస్తుంది.

తిరుగు ప్రయాణ సమయంలో ఇట్లు ప్రార్థన చేయాలని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశించిరి. ‘మేము తిరిగి వెళ్ళువారం, మేము పశ్చాత్తాపం వ్యక్తం చేయువారం, మేము ప్రార్థన చేయువారం, మేము మా దేవుణ్ణి ప్రశంసించువారం.’ బనూ సఖీఫ్ తెగ కొరకు శాపం వేయాలని వారి స.అ.స.తో మనవి చేయబడెను. వారి స.అ.స. విశాల హృదయం ఎట్లుండెననగా శాపం వేసే బదులు వారు స.అ.స. బనూ సఖీఫ్ కొరకు ఇట్లు దుఆ చేసిరి. ఓ అల్లాహ్! సఖీఫ్‌కు మార్గదర్శకం ప్రసాదించి, వారిని ముస్లింలుగా చేసి తీసుకొని రమ్ము. అనంతరం వారు స.అ.స. తిరుగు ప్రయాణం మొదలు పెట్టినప్పుడు ఇట్లు దుఆ చేసిరి. ఓ అల్లాహ్ వారికి సన్మార్గం ప్రసాదించుము, వారి అందజేతలు, ఆహార నిల్వలకు పోటీగా మాకు నువ్వు సరిపోగలవు. సన్మార్గం కోల్పోయిన ప్రజలు అల్లాహ్ తఆలాను ఆశ్రయించాలని వారి సల్లల్లాహు అలైహి వసల్లం ఉద్దేశమై ఉండెను. అల్లాహ్ తఆలా వారి స.అ.స. ఈ దుఆలను ఇట్లు ఆమోదించెను. ఇంకా ఒక సంవత్సరం గడవక ముందే ఇదే తాయిఫ్ ప్రజలు అందరికందరు హిజ్రీ 9వ సం॥ రమజాన్ నెలలో ఇస్లాంలో ప్రవేశించిరి.

హునైన్ యుద్ధ సంపద పంచిపెట్టుట గురించి ఇట్లు ప్రస్తావన లభిస్తుంది. వారి స.అ.స. ఆదేశం మేరకు ఆరు లేదా ఎనిమిది వేల బానిసల కొరకు తాత్కాలిక నివాసాలు ఏర్పాటు చేయబడెను. తద్వారా వారికి చలి, వేడి నుండి రక్షణ కల్పించబడెను. యుద్ధ సంపదలో ఇరవై నాలుగు వేల ఒంటెలు, నలుభై వేల కంటే ఎక్కువ మేకలు, గొర్రెలు, నాలుగు వేల ఓఖియ వెండి అనగా సుమారు 490 కిలోల వెండి లభించెను. ఇంతకు ముందు ముస్లింలకు ఇంతగా యుద్ధ సంపద ఎన్నడు లభించలేదు. ఇటువంటి సందర్భంలో కూడా వారి సల్లల్లాహు అలైహి వసల్లంనకు తమ అనుచరుల (రజి) శిక్షణ పట్ల ఎంత శ్రద్ధ ఉండెననగా ఈ ధనంలో ఐదవ శాతం తర్వాత మీలో ఒకరికి ఎంత హక్కు ఉంటుందో నాకు కూడా అంతే హక్కు ఉండును. ఆ ఐదవ శాతం కూడా తిరిగి మీకే లభిస్తుంది. సూది లేదా దాని దారం లేదా అంతకంటే చిన్న వస్తువేదైనా ఎవరి దగ్గరనైనా ఉంటే దానిని తిరిగి ఇవ్వండి. ఇంకా ఇట్లనిరి. అవినీతి నుండి దూరముండండి. ఎందుకనగా అవినీతికి పాల్పడే వారి కొరకు ప్రళయ దినాన సిగ్గు, మచ్చగా రుజువగును. ఈ విషయం విన్న తర్వాత ఒక అనుచరుడు ఒంటె కేశాలతో సిద్ధమైన ఒక

వస్తువుని తీసుకొని వచ్చి వారి స.అ.స.తో ఇట్లు వేడుకొనెను. చినిగిపోయిన రక్షణ కవచాన్ని కుట్టుకొనుటకు నేను యుద్ధ సంపదలో నుండి ఈ దారాన్ని తీసుకొని ఉంటిని.

ఇలాగే మరొక అనుచరుడు హాజరయ్యెను. వారు యుద్ధ సంపదలో నుండి ఒక సూదిని తీసుకొని తన భార్యకు ఇచ్చి ఉండిరి. ఈ ప్రకటనను విని వారు తక్షణమే తమ భార్య దగ్గరికి వెళ్లి ఆ సూదిని తిరిగి తీసుకొచ్చి యుద్ధ సంపదలో పెట్టిరి. యుద్ధ సంపదను పంచి పెట్టే సమయంలో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆకర్షించు ఉద్దేశంతో అందరి కంటే మొదట తెగల నాయకులకు యుద్ధ సంపదను పంచి పెట్టిరి. ఈ నాయకులు తమ తమ తెగలలో గౌరవ, మర్యాదలు కలిగి ఉండిరి. వారు స.అ.స. ఆయా నాయకులకు వంద వంద మరియు యాభై యాభై ఒంటెలను ప్రసాదించిరి.

అనంతరం మిగతా ప్రజలను పిలవాలని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ జైద్ బిన్ సాబిత్ (రజి)ను ఆదేశించిరి. ఇలా అందరికి యుద్ధ సంపదను పంచి పెట్టిరి. ప్రతి ఒక్కరికి నాలుగు ఒంటెలు లేదా నలభై మేకలు వచ్చినవి. ఖురైష్‌కు యుద్ధ సంపదను ఇచ్చుటలో గల ఒక కారణాన్ని తెలుపుతు ఇట్లనిరి. నేను ఖురైష్ హృదయాలను ఆకట్టుకొనుటకు వారికి యుద్ధ సందను ఇస్తున్నాను. ఎందుకనగా వీరు అవిశ్వాసాన్ని వీడి ఇంకా ఎక్కువ కాలం గడవలేదు. ఈ సందర్భంన కొందరు దాంబికులు యుద్ధ సంపద పంపిణీ గురించి విమర్శలు కూడ చేస్తూ ఇట్లు ఆరోపించారు. వారు స.అ.స. యుద్ధ సంపదను పంచి పెట్టుటలో న్యాయంగా వ్యవహరించలేదు, అల్లాహ్ తఆలా ప్రీతిని కూడా దృష్టియందుంచుకోలేదు. ఈ విషయాన్ని విని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముఖం కోపంగా మారింది. వారు స.అ.స. ఇట్లనిరి. అల్లాహ్, అతని ప్రవక్త కూడా న్యాయంగా వ్యహరించనప్పుడు మరెవరు న్యాయంగా వ్యహరించగలరు. దాని తర్వాత వారు స.అ.స. ఇట్లనిరి. ఓ అల్లాహ్! నా సోదరుడైన మూసాను కరుణించుము. ఇంతకు మించి వారిని బాధించబడెను, కానీ వారు సహనం పాటించారు.

అనంతరం మరొక వ్యక్తి నిలబడి, అతను కూడా పంచిపెట్టుట గురించి విమర్శించెను. బదులుగా వారు స.అ.స. ఇట్లనిరి. నీకు గుణపాఠం కలుగుగాక! నా దగ్గర కూడా న్యాయం లేనిచో మరెవరి దగ్గర ఉంటుంది. హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ (రజి) మరియు హజ్రత్ ఉమర్ (రజి) నిలబడి ఇట్లు వేడుకొనిరి. మీరు ఆదేశించినచో ఇతని తల నరికి వేస్తాం. బదులుగా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. బహుశా ఇతడు నమాజ్ చదువుతుండవచ్చును. నమాజ్ చదివే వ్యక్తి తన హృదయంలో లేని మాట అనగలడా! అని ఖాలిద్ బిన్ వలీద్ వేడుకొనిరి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ప్రజల హృదయాలను లేదా యదలను చీల్చి చూసే ఆదేశం నాకివ్వబడలేదు.

---

اَلْحَمْدُ لِلّٰهِ نَحْمَدُهٗ وَنَسْتَعِيْنُهٗ وَنَسْتَغْفِرُهٗ وَنُؤْمِنُ بِهٖ وَنَتَوَكَّلُ عَلَيْهِ ۔ وَنَعُوْذُ بِاللّٰهِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ اَعْمَالِنَا ۔ مَنْ يَّهْدِهِ اللّٰهُ فَلَا مُضِلَّ لَهٗ وَمَنْ يُّضْلِلْهُ فَلَا هَادِيَ لَهٗ ۔ وَنَشْهَدُ اَنْ لَّآ اِلٰهَ اِلَّا اللّٰهُ وَنَشْهَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ ۔ عِبَادَ اللّٰهِ رَحِمَكُمُ اللّٰهُ! اِنَّ اللّٰهَ يَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِيْتَآءِ ذِي الْقُرْبٰى وَيَنْهٰى عَنِ الْفَحْشَآءِ وَالْمُنْكَرِ وَالْبَغْيِ ۔ يَعِظُكُمْ لَعَلَّكُمْ تَذَكَّرُوْنَ ۔ اُذْكُرُوا اللّٰهَ يَذْكُرْكُمْ وَادْعُوْهُ يَسْتَجِبْ لَكُمْ وَلَذِكْرُ اللّٰهِ اَكْبَرُ ۔